## బాల సాహిత్యానికి ఆహ్వానం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ సారస్వత పరిషత్ వారి సౌజన్యంతో వికారాబాద్ జిల్లా సమగ్ర చరిత్ర అనే గ్రంథం రూపొందించే కార్యక్రమం జరుగుతున్నది. దీనికి సంబంధించి వికారాబాద్ జిల్లా బాల సాహిత్యం అనే అంశం మీద నేను ప్రత్యేక వ్యాసం సమర్పించనున్నాను. కావున జన్మత : ప్రస్తుత వికారాబాద్ జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సంపాదకులు నుండి బాల సాహిత్య సమాచారమును సేకరిస్తున్నాను, ఇందులో భాగంగా బాల బాలికలకు ఉపయోపడేవిధంగా పిల్లల కోసం పిల్లలు మరియు పెద్దవాళ్లు రచించి పుస్తకాలుగా ముద్రించిన కథలు, గేయాలు, పాటలు, పద్యాలు, మణిపూసలు, చరిత్రలు, నవలలు, నాటకాలు, వంటి మొదలగునవి బాల సాహిత్యానికి సంబంధించిన అంశాలను ఏప్రిల్ 15 వరకు తన వాట్సాప్ నంబర్ 9441350137కు లేదా వడిచర్ల సత్యం , కె.శేఖ ర్, తులసీ గార్డెన్ మొయిన్ గేట్ ఎదురుగా, సాయిపూర్ , తాండూరు పిన్ కోడ్ 501141 అనే చిరునా మకు పంపించవలసిందిగా గొట్టిగఖుర్ధు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రవి, రచయిత వడి చర్ల సత్యం ఒక ప్రకటనలో కోరారు. వికారాబాద్ జిల్లాలో పుట్టిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉందని వారు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కరెంట్ షాక్‌తో రైతు మృతి

**కొత్తూర్, మార్చి 25, ప్రభాతవార్త :**
కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. ఈసంఘటన కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామ పరిధిలో శనివారం ఉదయం తన వ్యవసాయ పొలంలో బాలరాజ్ అనే రైతుకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. కొత్తూర్ ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.... పెంజర్ల గ్రామానికి చెందిన బాల్‌రాజ్ రోజు మాదిరిగానే పొలానికి వెళ్లాడు. అయితే వెళ్లిన కొద్దిసేపటికి పక్క పొలానికి రాములు మృతుడి సోదరుడు రాములుకు ఫోన్ చేసి మీ తమ్ముడు కరెంట్ కరెంట్ షాక్‌తో చనిపోయాడన్నారు. దీంతో మృతుడి భార్య చంద్రకళ ఇతర కుటుంబ సభ్యులు వెళ్లి చూశారు. అయితే మృతులు బాల్‌రాజ్ వికలాంగుడు కావడం వల్ల బోరు వద్ద ఉన్న కరెంట్ వైర్ కాలుకు తగలడంతో మృతి చెందాడని భార్య చంద్రకళ తెలిపారు. తమకు ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఈమేరకు కొత్తూర్ ఎస్సై శంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కుల్కచర్ల మండలంలో 6 కరోనా కేసులు

**-మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మండల వైద్యాధికారిణి మాధురి, సిహెచ్‌ఓ చంద్రప్రకాష్**



**కుల్కచర్ల మార్చి25, ప్రభాతవార్త :**
కరోనా వైరస్ విజృంబించే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ప్రాథమిక కేంద్రం వైద్యాదికారిణి డా. మాధురి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ హెచ్చరించారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 126 మందికి కరోన నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా కుల్కచర్ల గ్రామానికి చెందిన ముగ్గు రుకి, ఇప్పపల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి, పీరంపల్లి గ్రామానికి చెందిన ఒక్కరికి కరోన సోకినట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాదికారులు మాట్లాడుతూ ప్రజలు కరోనా నియమాలు పాటిస్తూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని వారు తెలిపారు. ఆహర నియమాలు పాటించాలని, పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజించాలని బయటికి వెళ్లనప్పుడు తప్పకుండా మాస్కు ధరించి సామాజిక దూరం పాటించాలని తారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఆర్‌తో నిండు ప్రాణాన్ని కాపాడుదాం

**-సిఎం కెసిఆర్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు -సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారని వారికి సకాలంలో సిపిఆర్ నిర్వహించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలకు ఆదేశాలు ఇచ్చారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ డిపిఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...జీవనశైలి ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ సిపిఆర్ చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్ని వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏది లేదని మన చుట్టు పక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే పది నిముషాల వరకు సిపిఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్ని కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. గుండె పోటు వచ్చిన వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడొచ్చని సిపిఆర్‌పై అవగాహన ఉండడం ద్వారా మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించి సిపిఆర్ నిర్వహించి విలువైన ప్రాణాలను కాపడవచ్చని అన్నారు. ఆ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వాసుపత్రులల్లో పట్టుబోయే బిడ్డను నుండి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటే సమాజానికి ఆరోగ్యకరమైన మానవ వనరులను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సర్వసభ్య సమావేశాల ద్వారా, అంగన్‌వాడీల ద్వారా , మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ప్రజలకు సిపిఆర్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. కరోనా కాలంలో ముందున్న ఫ్రండ్ లైన్ వారియర్స్‌కు శిక్షణ ద్వారా సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న ప్రచారంతో సిపిఆర్ అంటే ప్రజలలో చాలా మందికి అవగాహన వచ్చిందని కానీ ఎలా చేయాలో తెలియదని ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీ లించాలని, గుండె పోటు అని నిర్ధారణకు వచ్చిన వెంటనే 108 అంబులె న్స్‌కు ఫోన్ చేస్తూ ఒక నిమిషంలో 100 నుండి 120 సార్లు గుండెపై రెండు చేతులతో పుష్ అప్ చేస్తూ మధ్య మధ్య ఊపరి అందిస్తుండా లని, ఇటీవల హైదరాబాద్లఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహిం చడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్‌కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మేతుకు ఆనంద్ మాట్లాడుతూ... జిల్లాలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీ బృందాలతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. సిపిఆర్ పద్ధతిపై వివ రించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ నారా యణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పి సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్ కుమార్, డిసిసిబి, డిసిఎంఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు మనోహర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సుశీల్ కుమార్ గౌడ్, జడ్పి డిప్యూటీ సీఈఓ సుభాషిణి, వైద్యాధికారులు, అధికారులు, జడ్పిటిసి , ఎంపిపిలు, పాల్గొన్నారు.



# గులాబీ శ్రేణుల మనోభావాలను తెలుసుకోవటానికే బిఆర్ఎస్ సమ్మేళనాలు

**-ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**-మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పార్టీ కీలక నాయకులు**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) మార్చి 25, ప్రభాతవార్త**
నియోజకవర్గ స్థాయిలో బిఆర్ఎస్ (గులాబి) శ్రేణుల మనోభావాలను తెలుసుకోవటానికే పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు (సమావేశాలు) నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల సిఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం (సమావేశం) మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగానే అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉద్యమకారుల్లో ఎంతో మంది పేదలు ఉన్నారని, పార్టీ ఆదుకుంటుందని, పదవుల్లో, సంక్షేమ పథకాల్లోనూ అవకాశాలు కల్పిస్తుందన్నారు. యువతకు కష్టపడ్డ వారికి ఉద్యోగాలు వచ్చాయని, 2లక్షల ఉద్యోగాల్లో లక్షా40వేల మంది వరకు ఉద్యోగాలు కల్పించటం జరిగిందన్నారు. పోలీస్ శాఖలోనూ సుమారు 30వేల వరకు భర్తీ చేశామని, మరో 15వేలమందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. ఇక రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగ పనిచేస్తుందని, ఔట్‌సోర్సింగ్‌వారి వల్ల ఇబ్బందులు ఏర్పడిందని, అన్యాయం జరగకుండ చూస్తుందన్నారు. కష్టపడి చదువుకున్న వారికి అన్యాయం జరగకుండ ఉపాధి కల్పించటంలో పబ్లిక్‌సర్వీస్ కమిషన్ పారదర్శకంగ వ్యవరిస్తుందన్నారు. బిఆర్ఎస్‌లో ఉన్న వారు గట్టిగ మాట్లాడితే కేంద్ర (బిజెపి) ప్రభుత్వం ఐటి, ఇడి, సిబిఐలతో బెదిరింపులకు దిగుతుందని, బిఆర్ఎస్ దేనికి భయపడేది లేదని సిఎం కెసిఆర్ నికచ్చిగా వ్యవరిస్తున్నారని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని 15మండలాలు, మున్సిపాల్టీల వారీగ ఆత్మీయ సమ్మేళనాలు ఏప్రిల్ 20వ తేదీలోగా నిర్వహించాలని, నాయకుల, కార్యకర్తల మనోభావాలను తెలుసుకోవాలని, అందరి మన్ననలు పొందాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కష్టపడ్డవారికి గుర్తింపును ఇస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓపికతో ఉండాలని అందరికి అవకాశాలు వస్తాయని నిరుత్సాహపడవద్దని ఓపికతో ఉండాలని అన్నారు. ఉద్యమకారులకు కూడ అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఆహర్నిశలు కృషి చేస్తున్నానని, రాష్ట్రంలోనే అత్యధికంగ వందలాది కోట్ల నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేశానన్నారు. 2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఒక ఏడాది వివిధ ఎన్నికలతోనే గడిచిందని, మరో రెండేళ్ల పాటు కరోనాతో ఇబ్బందులు ఎదుర్కొనటం జరిగిందని, మూడో ఏడాదిలో ఇక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను సమృద్ధిగా అందిస్తు ముందుంటున్నామన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు 434మంది ప్రజాప్రతినిధులు ఉన్నట్లు, గ్రామాలు, మండలాలు, మున్సిపాల్టీలు, కార్పోరేషన్లు వివిద పదవుల్లో పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులుగా రాణిసున్నారని అన్నారు. పార్టీ సూచనల మేరకు ఆత్మీయసమ్మేళనం కోసం సుమారు 1200మందికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులకు, ఉద్యమకారులకు సమాచారం అందించటం జరిగిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిల భాష, మాటల తీరు చిల్లర రాజకీయాలుగ ఉంటాయని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఉద్యమకారులను గుర్తిస్తా, పదవులు ఇస్తామని, సంక్షేమ పథకాల లబ్ధికి కూడ అవకాశాలు కల్పిస్తానని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే సమావేశంలో అరవద్దని, అడగాలని ఉద్యమకారులకు ఆయన సూచించారు. ఏమైనా పొరపాట్లు జరిగితే క్షమించాలని అన్నారు. మండలాల్లో, మున్సిపాల్టీలో పార్టీ 15సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఏప్రిల్ 20వ తేదీలోగా పూర్తి చేస్తామన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సూచనల మేరకే పార్టీ కార్యకర్తల, నాయకుల సమస్యలు వినటానికే ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నట్లు, నాయకులు రోడ్డు ఎక్కవద్దని, సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకరావాలని సూచించారు. వచ్చె ఎన్నికల్లో పార్టీ నుంచి మేడ్చల్ నుంచి ఎవరు పోటీ చేసినా మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఎన్.నందారెడ్డి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితాలాయ్య, మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, మున్సిపల్స్ మేయర్లు, చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా పార్టీ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు



మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గులాబి శ్రేణుల దృశ్యం

## చీర్యాల లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ప్రముఖులకు ఆహ్వానం



చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

**కీసర, మార్చి25, ప్రభాతవార్తః**
శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి పంచదశ (15వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు రావాలని శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆర్ధిక రిజిస్ట్రేషన్ల శాఖ చీఫ్ ల్యాండ్ కమీషనర్ నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ హనుమంతరావుకి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లకి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, మండల ఎంపిపి మల్లారపు ఇందిర, ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై వేటు బిజెపి దుశ్చర్యలకు పరాకాష్ట

**కడ్తాల, మార్చి 25 ప్రభాతవార్త :**
ఎఐసిసి నాయకుడు భావిభారత ప్రధాని రాహుల్‌గాంధిపై అక్రమ కేసులతో జైలుశిక్ష విధించి అక్రమంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిన ప్రధాని మోడీ నియంత పాలనను నిరసిస్తూ శనివారం కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరెంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేశారు. నాయకులు మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుక రాహుల్ గాంధిపై అక్రమ కేసులతో పార్లమెంట్ సభ్యత్వం రద్దుచేయడం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని అన్నారు. ప్రధాని నరెంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ నియంత పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులతో వేదింపులకు గురి చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధిపై అనర్హత వేటే దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా అప్రజాస్వామిక నియంత చర్యని అన్నారు. ఇందిరాగాంధి, రాజీవ్‌గాంధిలు దేశంకోసం ప్రాణాలర్పించిన కుటుంబానికి చెందిన వ్యక్తి రాహుల్‌గాంధి అని అలాంటి రాహుల్‌గాంధి దేశంకోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం కష్టపడుతున్నారని అన్నారు. మోడీ, ఆదాని దోస్తి పాలనపై నిలదీయడం, అలాగే ఆదాని కంపెనీల అక్రమ వ్యాపారాలపై పార్లమెంట్ వేదికగా ప్రశ్నించడంతోనే రాహుల్‌గాంధి సభ్యత్వాన్ని రద్దు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యనాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బిచ్చనాయక్, కో ఆప్షన్ మెంబర్ జ హంగీర్‌బాబా, ఎస్సీ సెల్ రామకృష్ణ, మైనార్టీ సెల్ ఇక్బాల్‌పాషా, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రనాయక్, ఎంపిటిసి అద్దాల రాములు, సర్పంచ్‌లు బావోజీ, శంకర్, పాండునాయక్, నాయకులు క్యామ వెంకటయ్య, మాలె మల్లే ష్‌గౌడ్, సత్యం యాదవ్, మల్లయ్య, శేఖర్, శ్రీను, అస్గర్ అలీ, మండల అధ్య క్షుడు హీరాసింగ్, భానుకిరణ్, ఇమ్రాన్‌ఖాన్, బాబా, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.



ప్రధాని నరెంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## గులాబీ పార్టీ నాయకుల్లో నిరుత్సాహం..?

**-ఉద్యమకారుల్లోనూ అసంతృప్తి వెల్లువ**

**-సమ్మేళనంలో కొందరు గొంతు విప్పిన వైనం**

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) మార్చి 25, ప్రభాతవార్త**
మేడ్చల్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కొందరు నాయకులు పేర్కొంటూ నియోజకవర్గంలో చాలా మంది కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహంతో ఉన్నారని, ఉద్యమకారులు కూడ అయోమయంలో అసంతృప్తిలో ఉన్నారని, వారి బాధను పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పోచారం మున్సిపల్ కౌన్సిలర్ సాయిరెడ్డి పేర్కొంటూ పలువురి కార్యకర్తలో నిరుత్సాహం ఉందన్నారు. వారి బాధలు పట్టించుకోవటం లేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుల్లోనూ, పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండ పార్టీ అధిష్టానం దృష్టిలో పెట్టుకోవాలని, గుర్తించాలని సమస్యలు పరిష్కరించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు ముఖ్యమని, సమావేశాలు జరగటం లేదని, నిర్వహించేలా చూడాలన్నారు. కింది స్థాయిలో పార్టీకి అనుకూలంగ లేదని, ఉద్యమకారులను కూడ కాపాడుకోవాలని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి కూడ పేర్కొంటూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యవర్గం వేయాలని, మండలాల, మున్సిపాల్టీలలో పూర్తి స్థాయిలో కమిటీ ప్రక్షాళన చేయాలని, కార్యవర్గంలు ఏర్పాటు చేయాలని, పార్టీ నాయకులకు, సీనియర్ కార్యకర్తలకు పార్టీ పదవులు లభించేలా చూడాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పార్టీ శ్రేణులను కూడ భాగస్వాములను చేయాలని, పార్టీ కార్యకర్తల మనోభావాలను తెలుసుకుని అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో 15కోట్ల రూపాయలు గ్రంధాలయం నుంచి అభివృద్ధి పనుల కోసం మంజూరు ఇచ్చినట్లు వీటిలో మేడ్చల్ నియోజకవర్గంకు 4కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి పేర్కొంటూ పార్టీలో నిరుత్సాహం ఉన్నా, అసంతృప్తిలు ఉన్నా రోడ్డెక్కవద్దని వేధికలపై చెప్పకుండ, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. మనోభావాలను తెలుసుకోవటానికికే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. దీనికి మంత్రి మల్లారెడ్డి పేర్కొంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పార్టీ నాయకులు, ఉద్యమకారులు కీలకమని పదవులు, సంక్షేమ పథకంలోనూ లబ్దిలోనూ అవకాశాలు కల్పిస్తామని, ఏమైనా పొరపాట్లు ఉంటే క్షమించాలని ఆయన కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకుల, కార్యకర్తల మనోభావాలను తెలుసుకోవటం జరుగుతుందని, ఉద్యమకారులను కూడ ఆదుకుంటామని అన్నారు.

## సూర్యప్రభ వాహనంపై బద్రీ నారాయణుడి అవతారంలో శ్రీనివాసుడు

**-కన్నుల పండువగా శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర ఉత్సవాలు**

**కొడంగల్, మార్చి 25ప్రభాతవార్త**
పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగుందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్శిక బ్రహ్మోత్సవాలు భక్తుల గోవిందా..గోవిందా నామస్మరణలతో మారుమ్రోగుతున్నాయి. తిరుమల తిరుపతి మాదిరిగానే రోజుకో కార్యక్రమంతో స్వామివారు వివిధ రకాల వాహనాలపై ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం ఉదయం ఆలయంలో టీటీడీ అర్చక మీరాశి దార్ శ్రీ పెద్దింటి రమణదీక్షితులు, శ్రీరవిచంద్ర దీక్షితులు అద్వర్యంలో ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం శ్రీనివాసుడు బద్రి నారాయణుడి అవతారంలో సూర్యప్రభ వాహనంపై ఆలయం నుంచి జాతర స్థలం వరకు ఊరేగుతు ప్రత్యేక పూజలు అందుకున్నారు. వాహన సేవ ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృంధం చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిసు‌ండగా మంగళవాయిద్యాల మద్య స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహరుతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే రాత్రి వేళ చంద్రప్రభ వాహనంపై పురవీధులో ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

**ఆకట్టుకుంటున్న నెల్లూరు బృంధం గానకచేరీః**
బ్రహ్మోత్స వాల్లో తిరుమల తిరుపతి మదిరిగానే నెల్లూరు బంధం సభ్యులు నిర్వహిస్తున్న గానకచేరీ, నాదస్వరం తదితర కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కొడంగల్‌లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన 43 సంవత్సరాల నుంచి తిరుపతి దేవస్థానం ఆదేశాల మేరకు నెల్లూరుకు చెందిన ఎస్‌కెఎస్ బృంధం నటరాజ్ సభ్యులతో చేపడుతున్న నాదస్వరం, గానకచేరీ బ్రహ్మోత్స వాల్లో ప్రత్యేక ఆకర్శణగా నిలుస్తున్నాయి.
ఉదయం సుప్రభాతంతో మొదలుకొని అభిషేకం, స్వామివారి ఊరేగింపు, ఊయ్యాలసేవ తదితర కార్యక్రమాల్లో నిర్వహించే గానకచేరీ భక్తులను సమ్మోహి తులను చేస్తుంది. బ్రహ్మోత్స వాలు టిటిడి అర్చకులు బాలాజీ ఆద్వ ర్యం లో కొనసాగుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉత్స వాలకు ఆలయ ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా తగు ఏర్పాట్లతో పాటు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## ఆరోగ్యానికి మించిన ఆనందం మరొకటి లేదు



గోదుమకుంట గ్రామంలో పోషణ పక్షంపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

కీసర, మార్చి25, ప్రభాతవార్తః

ఆరోగ్యానికి మించిన ఆనందం మరొకటి లేదని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. గోదుమకుంట గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల వాడకం వల్ల ఉపయోగంపై పోషణ పక్షంలో చిన్నారులకు ఆహారంగా చిరుధాన్యాలు అందించడం వాటి ప్రయోజనంపై తల్లులకు వివరించారు. అనంతరం తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, వార్డు సభ్యులు వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాంపల్లిదాయర గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సందర్శన



రాంపల్లిదాయర గ్రామాభివృద్ధి గురించి విద్యార్థులకు వివరిస్తున్న సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్

కీసర, మార్చి25, ప్రభాతవార్తః

గ్రామాభివృద్ధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మల్కాజిగిరి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల యూనిట్ విద్యార్థులు పాల్గొనడం అభినందించదగ్గ విషయమని సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్ అన్నారు. శనివారం సర్పంచ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేస్తున్న పనులను ఆమే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జాతీయ సేవ చేయటంలో విద్యార్థుల పాత్ర గురించి తెలుసునన్నారు. అనంతరం రాంపల్లిదాయర గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆమే విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రతిభ, కో ఆప్షన్ సభ్యులు బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ గ్రామ పంచాయతీగా చాపలగూడెం



అధికారుల నుండి అవార్డు అందుకుటున్న గండి లక్ష్మణ్

కుల్కచర్ల మార్చి25, ప్రభాతవార్త :

కుల్కచర్ల మండల పరిదిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా చాపలగూడెం గ్రామ పంచాయతి ఎన్నిక కావడం సంతోషకరమని సర్పంచ్ గండి లక్ష్మణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాగంగా కుల్కచర్ల మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికయ్యిందని సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును సర్పంచ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండి లక్ష్మణ్ మాట్లాడుతూ అవార్డు భాద్యత పెంచిందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్, జడ్‌పిటిసి రాందాస్ నాయక్, ఎంపిఓ కరీం, ఎంపిడిఓ నాగవేణి పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తీసుకోవాలి

-చేవెళ్ల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి సూచన



చేవెళ్ల గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో మాత సంక్షేమ కార్యక్రమంలో మాట్లాడుతూ చేవెళ్ళ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి

చేవెళ్ళ, మార్చి 25, ప్రభాతవార్త

ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు రోజు చిరుధాన్యాలను తీసుకోవాలని చేవెళ్ళ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి సూచించారు. శనివారం చేవెళ్ల గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో మాత సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గర్భిణి మహిళ లు, పిల్లలు ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలే తీనాలన్నారు. చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలు, సాములు, శనిగలు, కొర్రలు, మినుములు, బొబ్బర్లు తదితర వాటిల్లో విటమిన్లు ఖనిజాలు అధికంగా ఉంటాయన్నారు. అన్ని రకాలు పోషక విలువలు శరీరానికి అంది రోగాల భారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంగన్ వాడీ టీచర్ ఉమారాణి, ప్రవీణ, జంగమ్మ, అనురాధ, ఏఎన్ ఎం స్వర్ణలత, అశా వర్కర్‌లు పాల్గొన్నారు.

### నేడు చేవెళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరాకు అంతరాయం

-చేవెళ్ళ సబ్ డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి

చేవెళ్ళ, మార్చి 25, ప్రభాతవార్త

ఈ నెల 26వ తేదిన అదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేవెళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలల్లో విద్యుత్ ఉండదని, ఇందుకు వివియోగదారులు అధికారులకు సహకరించాలని చేవెళ్ళ సబ్ డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి కోరారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతారాయం కల్గుతుందన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు మరమ్మతులు చేస్తున్నందున చేవెళ్ల, మిస్ పుల్ ఇండస్ట్రీయల్ ఫీడర్, ఇబ్రహింపల్లి, దామరిగిద్ద, న్యాలట, రామన్నగూడ గ్రామాలల్లో విద్యుత్ సరఫరాను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకుని అధికారులకు సహకరించాలని, ఆదివారం సాయంత్రం 5 గంటల తరువాత విద్యుత్‌ను సరఫరాను యధావిదిగా పునరుద్దరిస్తామని చేవెళ్ళ సబ్ డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి తెలిపారు.

# జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీగా హస్నాబాద్

-మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా సర్పంచ్‌కు సన్మానం

కొడంగల్, మార్చి 25ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీగా కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ పంచాయతీ ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ బి.పకీరప్ప, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణిలను మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీచెర్మేన్ సునితామహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, జిల్లా పంచాయతి అధికారి తరుణ్‌కుమార్‌ల చేతుల మీదుగా శాలువా, పూలమాలతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాగా జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ హస్నాబాద్ గ్రామం ఎంపిక కావడంతో పాటు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల చేతుల మీదుగా గ్రామ సర ్పంచ్ పకీరప్ప, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అవుటి నాగరాణి, ఎంపీడీఓ పాండులతో పాటు గ్రామస్తులు ప్రకాష్ తదితరులున్నారు.



రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన జడ్పీటిసిలు, ఎంపిపిలు



.జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసిన పలువురు జడ్పీటిసిలు, ఎంపిపిల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధిమార్చి 25, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను జిల్లాలోని పలు మండలాల జడ్పీటిసిలు, ఎంపిపిలు, మర్యాద పూర్వకంగ కలిసి సన్మానించారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపిపిలు, జడ్పీటిసిలు కలిసి జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు వారు పేర్కొన్నారు. జిల్లాకు నూతన కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ వచ్చిన తరువాత జిల్లాకు చెందిన జడ్పీటిసిలు, ఎంపిపిలు పాల్గొని కలిసి పరిచయాలు చేసుకుని అభివృద్ధి కోసం కలిసి సమన్వయంతో పనిచేద్దామన్న అభిప్రాయంకు వచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బెస్త వెంకటేశ, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మేడ్చల్ జడ్పీటిసి శైలజవిజయానందరెడ్డి, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మేడ్చల్ ఎంపిపి రజితరాజమల్లారెడ్డి, కీసర ఎంపిపి ఇందిరాలక్ష్మినారాయణగౌడ్, మూడుచింతలపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, మేడ్చల్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, శ్రీరంగవరం సర్పంచు విజయానందరెడ్డి, పలువురు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమకారులకు భరోసా దక్కలేదు

-మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్‌వి కోఆర్డినేటర్ చాప భాస్కర్

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) మార్చి 25, ప్రభాతవార్త

అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎంఆర్‌లో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమకారులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదని, ఏమాత్రం కూడ పట్టించుకునే ఆలోచన, మాట్లాడే అవకాశం కూడ ఇవ్వలేదని, భజన పరులకు మాత్రమే అవకాశం కల్పించారని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్‌వి కోఆర్డినేటర్ చాప భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఈ సందర్భంగ ఆయన తరువాత మాట్లాడుతూ ఈ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఉద్యమకారులకు ఎలాంటి భరోసా దక్కలేదన్నారు. భజన చేసే వాళ్లకే అందలం ఎక్కిస్తున్నారని, కనుసన్నల్లో తిరిగే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని, మంత్రి మల్లారెడ్డి ఉద్యమకారులతో ప్రత్యేకంగ మాట్లాడటానికి అవకాశం కూడ ఇవ్వలేదని అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి, ఉద్యమకారులుగ ఉన్న వారికి అడుగడుగునా అన్యాయం, అవమానం అణచివేత దోరణి కొనసాగుతుందన్నారు. ఉద్యమకారులుగ ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ సమ్మేళనానికి ఎంతో ఆశతో కార్యక్రమానికి రావటం జరిగిందని, ఎలాంటి భరోసా లేకుండానే నిరాశతో వెను తిరగాల్సి వచ్చిందని అన్నారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కూడ లోపల అంత అసంతృప్తితోనే ఉన్నారని భవిషత్‌లో పార్టీకి దూరం అవటం, నష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. ఇక నైనా స్పందించి వ్యక్తిగత ఎజెండా కాకుండ పార్టీ ఎజెండాను ముందుకు తీసుకవెళ్లటానికి అమరవీరుల ఆశయసాధన దిశగా సిఎం కెసిఆర్ ఆశించిన విధంగ కొనసాగాలని అందరి అభిప్రాయాలు తీసుకోవాలని చాప భాస్కర్ స్పష్టం చేశారు.

### సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

-హెడ్ కానిస్టేబుల్ రమేష్



పెద్దేముల్‌లో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పెద్దేముల్, మార్చి 25, ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రమేష్ అన్నారు. జిల్లా ఎస్పి, స్థానిక ఎస్ఐ ఆదేశాల మేరకు శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు, గ్రామస్తులకు కానిస్టేబుళ్ళు రాఘవేందర్, సంతోష్‌కుమార్, జయపాల్‌రెడ్డితో కలిసి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రమేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసునమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. చిన్న పిల్లలు వాహనం నడిపితే వాహనం యజమాని, తండ్రిపై కేసునమోదు చేస్తామని అన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అత్యవసర సమయంలో 100 డయల్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు తప్పవు



బషీరాబాద్, మార్చి25, ప్రభాతవార్త:

ఇసుక అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు తప్పవని బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి అన్నారు. ఇటు రెవెన్యూ, అటు పోలీసులు ఎన్నో ఆదేశాలు ఇచ్చిన అక్రమార్కులలో భయం లేకుండా విచ్చలవిడిగా ఇసుక తోడుకోవటం చట్ట విరుద్ధమని అన్నారు. మండల పరిధిలోని మైల్వార్ గ్రామానికి చెందిన మున్నూర్ శామప్ప ఎలాంటి అనుమతులు లేకుండా మైల్వార్ గ్రామ శివారులో నుండి టిఎస్34 బి0631 నెంబర్ గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రెండు ఇండ్లలో చోరీ

బషీరాబాద్, మార్చి25, ప్రభాతవార్త:

ఒకే రాత్రి రెండు ఇండ్లలో చోరీ జరిగిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. కొర్విచెడ్ ఘనికి చెందిన రాథోడ్ కిషన్ శుక్రవారం రాత్రి తన ఇంటికి తాళం వేసి పక్క గదిలో పడుకున్నాడు. అదే గ్రామానికి చెందిన చవాన్ మోతీలాల్ సైతం తన ఇంటికి తాళం వేసి పక్కాఇంటి వారి స్లాబ్‌పై పడుకున్నాడు. తెల్లారేసరికి ఇద్దరి ఇళ్లలో చోరీ జరిగినట్లు గుర్తించి బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాథోడ్ కిషన్ ఇంట్లోని బీరువా తాళాలు పగలగొట్టి అరతులము పుస్తెలు, అరతులము చైను దొంగిలించగా, చవాన్ మోతిలాల్ ఇంట్లో 8వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్ళారని తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నామన్నారు.

### రోడ్డు ప్రమాదంలో నెమలి మృత్యువాత

బెజ్జంకి, మార్చి 25, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడిన సంఘటన శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఉదయం సమయంలో రాజీవ్ రహదారిపై ఎదో గుర్తు తెలి యని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డు దాటుతున్న నెమలి అక్కడిక్కడే మరణించింది. అటవిశాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో సం ఘటన స్థలానికి చేరుకోని పోస్టుమార్టం నిమిత్తం గ్రామంలో గల ప్రభు త్వ పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి హరిత పోస్టు మార్టం నిర్వహించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం వీఆర్ఎ సహకారంతో అటవిశాఖ సిబ్బంది ఖననం చేశారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

చిన్నకోడూరు, మార్చి 25, ప్రభాతవార్త :

చిన్నకోడూరు మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయంకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని అడగగానే రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పానుగంటి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీని వాస్, బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పానుగంటి రమేష్, ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాచారి, సత్యనారాయణ, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### చెట్టు కొమ్మను విరగొట్టిన వాహనదారుడికి జరిమానా

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా కేంద్రంలో హరిత హారం చెట్టు కొమ్మ విరగొట్టిన వాహనదారుడికి మున్సిపల్ అధికారులు రూ.3 వేల జరిమానా శనివారం విధించారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో మహారాష్ట్రకు చెందిన డీసీఎం డ్రైవర్ విక్రమ్ తన వాహనంతో హరిత హారం చెట్టును ఢీ కొట్టారు. దీంతో చెట్టు కొమ్మ విరిగిపోయింది. విషయం తెలుసుకున్న హరిత హారం అధికారి ఐలయ్య సంఘటన స్థలానికి చేరుకొని డీసీఎం డ్రైవర్‌కు మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అదేశాల మేరకు రూ.3 వేల జరి మానా విధించారు. హరిత హారం చెట్లును నరికిన, కొమ్మలు విరగొట్టిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.

#### డిజిటల్ వ్యక్తీకరణలకు మరింత సృజనాత్మకతను అందిస్తుంది

శామీర్‌పేట మార్చి25, ప్రభాతవార్త : ప్రముఖ డిజిటల్ ఇమేజింగ్ కంపెనీల లో ఒకటైన కెనాన్, తన ఆవిష్కరణ వారసత్వాన్ని కొనసాగిస్తూ పిక్సిమా మ్యాక్స్‌పై మరియు ఇమేజ్‌క్లాస్ సిరీస్‌లలో తన విస్తృత ఉత్పత్తుల శ్రేణిని బలోపేతం చేసేలా దేశంలో 16 ప్రింటర్ల కొత్త శ్రేణిని విడుదల చేసింది. ప్రింటర్ల తాజా శ్రేణితో కెనాన్ ఇండియా ప్రింటర్ల పాత్రకు సరికొత్త అర్థాన్ని ఇస్తోంది. వినియోగదారుల డిజిటల్ వ్యక్తీకరణలకు జీవాన్ని రూపాన్ని అం దించే శక్తిని అందించడం ద్వారా వారి ఊహలకు మరింత సృజనాత్మకతను అందిస్తుంది.

### తడి, పొడి చెత్తతో ఎరువులు తయారు చేయవచ్చు

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

చిన్నకోడూరు, మార్చి 25, ప్రభాతవార్త :

తడి, పొడి చెత్తతో ఎరువులు తయారు చేయవచ్చునని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్‌లో స్వచ్ఛభారత్ మిషన్‌పై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. గ్రామాల్లో చెత్తను సేకరించే వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. పరిసరాలు బాగుంటేనే అరోగ్యాలు బాగుంటాయన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియో గాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అనారోగ్యాల పాలవుతామన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందమన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్‌లు కవిత, స్వరూప ఎల్లాగౌడ్, ఎల్లయ్య, బాబు, శ్రీనివాస్, జ్యోతి అంజనే యులు రాజాబాయ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తుక్కాపూర్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు

కొల్చారం, మార్చి25 ప్రభాతవార్త:

కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శనివారం ఎల్లమ్మ తల్లికి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకా లు, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎల్లమ్మ తల్లికి ప్రదక్షిణలు నిర్వహించి బోనాలను సమర్పించారు. శనివారం ఉదయం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సర్పంచితో పాటు బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, మహిళలు, యువకులు, గ్రామ స్థులు రవీందర్, శ్రీశైలం, శ్రీకాంత్, విశ్వపతి, శంకర్, ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈదులపల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

ఝరాసంగం, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని ఈదులపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనుల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్ శనివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సిసి రోడ్డు నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం కల్గుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. తమ వాడలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో వాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. ఎంపిటిసి సభ్యులు శంకర్ పాటిల్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచయ్య స్వామి, కార్యదర్శి అశోక్‌కుమార్, నాయకులు నగేష్ పాటిల్, పండరి పాల్గొన్నారు.

### సరైన సమయానికి అంబులెన్స్ సేవలు అందించాలి

-ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విఘ్నేశ్వర్

కుల్కచర్ల మార్చి24, ప్రభాతవార్త;

సరియైన సమయానికి ప్రజలకు అంబులెన్స్ సేవలు అందించాలని ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విఘ్నేశ్వర్ తెలిపారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో అంబులెన్స్‌లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ సంబందించిన రికార్డులను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉంచుకోవాలని, ఫోన్ వచ్చిన వెంటనే భాదితులకు త్వరగా అంబులెన్స్ సేవలు అందాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఎమ్‌టి నవీన్, పైలట్ అచ్చయ్య పాల్గొన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



ఎన్ఎన్ఆర్‌లో హ్యాకథాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డైరక్టర్ కృష్ణారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యతను పొందాలని ఎన్ఎన్ఆర్‌జిఐ డైరక్టర్ డాక్టర్ సివి.కృష్ణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత కళాశాలలో శనివారం హ్యాకథాన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈఏఐఈఎస్‌బి డైరక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ హ్యాకథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాల డైరక్టర్ సివి.క్రిష్ణారెడ్డి, ఐఏసీ కన్వీనర్ డాక్టర్ జి.జనార్దన్‌రాజు, సంగం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రతినిధులు హాజరయ్యారు. కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూని కేషన్స్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచన విద్యార్థులకు అతిధి, డైరక్టర్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈనెల 28న నిర్వహించే హ్యాకథాన్‌తో విద్యా ర్థులు పాల్గొని ప్రతిభను చూపాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహ కన్వీన ర్లు డాక్టర్ కె.రామేశ్వరయ్య, డాక్టర్ ఎస్.రవిచంద్‌లు వ్యవహరించారు.

### బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఘట్‌కేసర్ నేతలు



బీఆర్ఎస్ సమ్మేళనంలో మేడ్చల్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డితో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు, నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఘట్‌కేసర్ మున్సిపల్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్ చౌరస్తాలోని సిఎంఆర్ కన్వెన్షన్‌హాలులో శనివారం మేడ్చల్ నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొని వచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, అంజనేయులు, మల్లేశ్, జహంగీర్, రవీందర్, సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ పీసీ శివకుమార్‌కు ఉత్క్రిష్ట్ అవార్డు

ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.శివకుమార్‌కు కేంద్ర ప్రభుత్వ ఉత్క్రిష్ట్ అవార్డు లభించింది. పోలీస్ విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను 2022 సంవత్సరానికి ఉత్క్రిష్ట్ (బెస్ట్ ఆఫ్ ది బెస్ట్) అవార్డును కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ సేవలకు అందించే అవార్డును ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న శివకుమార్ (పీసీ-3641)కు ఉత్క్రిష్ట్ సేవా పదక్ కింద ఎంపిక చేసింది. జాతీయ స్థాయిలో శివకుమార్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్క్రిష్ట్ అవార్డు రావడం పట్ల ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### అనారోగ్యంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

షాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాం సత్తయ్య(73) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. శనివారం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పర్వేద నర్సింలు, గ్రామ సర్పంచ్ కుర్వ జయమ్మదర్శన్ పాల్గొన్నారు. శ్రీరాం సత్తయ్య సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.

### రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నేడు నిరసన

-జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు గాంధీభవన్‌కు తరలిరావాలి

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 25, ప్రభాతవార్త

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీపై ఎంపిగా అనర్హత వేటు వేయటాన్ని నిరసిస్తూ గాంధీభవన్‌లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు నిరసన కార్యక్రమం జరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన పేర్కొంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరు కూడ నగరంలోని గాంధీభవన్‌కు భారీ సంఖ్యలో విచ్చేసి కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లాలోని మున్సిపాల్టీలు, మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పిలుపు నిచ్చారు.

## పోతాయిపల్లి పాఠశాలను దత్తత తీసుకున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్

శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త

పోతాయిపల్లి ప్రాథమిక పాఠశాలను యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు దత్తత తీసుకుని ఆ పాఠశాలకు 4టేబుల్స్, 10బెంచీలను విరాళంగ అందజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని పోతాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు విచ్చేసి వాటిని అందజేయటం జరిగింది. అదే విధంగ విద్యార్థులకు పాఠశాలలో వారు మరిన్ని సౌకర్యాలు కూడ కల్పించారు. శామీర్‌పేట మండల విద్యాఅధికారి వసంతకుమారి పాల్గొని వాటిని ప్రారంభించారు. యుడబ్లుహెచ్ బృందం సభ్యులను, ఎంఇఒను, కౌన్సిలర్ హరిబాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్రామరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు డి.మధుసూదన్‌లు వారిని సన్మానించారు. పాఠశాలను దత్తత తీసుకున్నందుకు వారికి దన్యవాదాలు తెలియజేశారు.



.పోతాయిపల్లి ప్రాథమికపాఠశాలను దత్తత తీసుకుని బెంచీలు, టేబుల్స్ విరాళంగ అందజేసిన దృశ్యం

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపాల్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 25,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో శనివారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గోపాల్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను గ్రామాభివృద్ధికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు వేయడం వల్లన కాలనీలు సుందరంగ మారుతున్నాయని అన్నారు. సిసి రోడ్లు మంజురు చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు దూలయ్య, జహంగీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళ చికిత్సకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో 9 వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి ఒకరి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం శనివారం అందజేసినట్లు తెలిపారు. కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్చడికుడిగా పనిచేసే అమరేందర్ శర్మ సతీమణి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా స్థానిక ప్రజల వినతి మేరకు పూజారి సతీమణి ఆస్పత్రి ఖర్చుల కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తన వార్డులో ఆపదలో ఉన్న వారికి తాను అండగా ఉంటానని అన్నారు. పూజారి సతీమణి ఆరోగ్యం కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం కౌన్సిలర్ ఆందజేయడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## మాదాయపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**తలకొండపల్లి మార్చి25,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్పంచ్ హైమావతి రామస్వామి పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామంలో సుల్తాన్ ఇంటి నుండి ముదిరాజ్ సంఘం వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ హైమావతి రామస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంజిఎన్‌జీఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్డుకు పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మంజూరుకి సహకరించిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్‌కి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భయ గౌరయ్య యాదయ్య,శాంతయ్య,మాజీ వార్డు సభ్యులు పరంజ్యోతి,నాయకులు రామస్వామి శేఖర్ ,చంద్ర మౌళి, లక్ష్మీనారాయణ ,శ్రీనివాసులు,కృష్ణయ్య, తిరుపతయ్య, మైసయ్య, అంజయ్య,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాయమ్మతో గృహప్రవేశం చేయించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



బాయమ్మతో గృహప్రవేశం చేయిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**కడ్తాల్,మార్చి 25 ప్రభాతవార్త :**
నిరుపేదలకు నేనున్నానంటూ భరోసానిస్తూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పక్కా గృహాలను నిర్మిస్తూ చేయూత అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం కడ్తాల మండలంలోని అన్మస్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జమ్ములబావి తండాలో నిరుపేద చెంచు మహిళ బాయమ్మకు నూతనంగా గృహాన్ని నిర్మించి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డిలతో కలిసి గృహప్రవేశం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చెంచు మహిళా బాయమ్మ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నివసించేదని తనకు పక్కా గృహాన్ని నిర్మించాలని కోరడంతో స్పందించి తనవంతు సహకారం అందించి నూతనంగా ఇంటిని నిర్మించి ఆమెకు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో పలు గ్రామాల ప్రజలు రాఘవేందర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, నరెందర్‌గౌడ్ నాయకులు రాజుగౌడ్, జగన్‌గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్, రచ్చ శ్రీరాములు, జైపాల్‌రెడ్డి, అభినవరెడ్డి, సుఖజీవన్‌రెడ్డి, యాదగిరి, రఘు, లింగం, శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని ఆర్లకుంట తండాకు చెందిన నేనావత్ డాక్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్‌టీపి కడ్తాల్ మండల అధ్యక్షుడు బోల్గం నరేషన గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులుర్పించారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాల కోసం సిద్ధమైన మాదిగ పల్లెలు

**తలకొండపల్లి మార్చి25,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిదిలోని గట్టుఇప్పలపల్లి గ్రామం నుండి మొదలైన పాదయాత్ర చౌదర్‌పల్లి,సంగాయిపల్లి,చంద్రధన ,రాంపూర్ ,మెదక్‌పల్లి,జంగారెడ్డిపల్లి,తలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో గత మూడు దశాబ్దాలుగా జరుగున్న పోరాటంలో కేంద్ర ప్రభుత్వాలు మోసం చేస్తూనే వస్తున్నాయని మరి ముఖ్యంగా మాదిగల అండగా ఉంటామని చెప్పి ఎబిసిడి వర్గీకరణ చేసి మాదిగల రుణం తీర్చుకుంటామని చెప్పి కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అధికారంలోకి వసేనత 100 రోజుల్లో ఎబిసిడి వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఒక అడుగు కూడా ముందుకు వేయని బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.కావున మాదిగ పల్లెలు కేంద్ర ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమయ్యారని ఏప్రిల్ 4వ తేదిన హైదరాబాద్ దిగ్బంధాన్ని విజయవంతం చేయటానికి పల్లె పల్లెనా పాదయాత్రకు నీరాజనం పడుతున్న మాదిగ పల్లెలు ఎమ్మార్పిఎస్ నాయకులు ఏప్రిల్ 4న లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరన్ పూలే మాదిగ,ఎం ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాదిగ,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య మాదిగ,రాజు మాదిగ,డేవిడ్ మాదిగ,నారా యణ మాదిగ, సురేష్,శరత్ చంద్ర,నవీన్,జగన్, అనిల్,మల్లేష్, కుమార్, రాజు,రజినికాంత్,సంతోష్,మహేష్,సలయ్య,రాములు,శ్రైశైలం, పాల్గొన్నారు.



# గ్రూపులను ప్రోత్సహిస్తే సహించేది లేదు

**-మండల మున్సిపల్ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండానే జోడో యాత్రలు ఎలా చేస్తారు**
**-నియోజకవర్గంలో ప్రజలకు కోమటిరెడ్డిపై ప్రత్యేక అభిమానం ఉంది**
**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, మార్చి 25, ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవని నాయకులు,కార్యకర్తలందరు మాజి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నారని,పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తే సహించేదిలేదని పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.మండలం కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌ల్లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలెవ్వరు మర్రి నిరంజన్‌రెడ్డి చేసే కార్యక్రమాలకు హాజరు కావద్దని పిలుపునిచ్చారు.ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి నియోజకవర్గంలో ప్రత్యేక అభిమానం ఉందని కాంగ్రెస్ ద్రోహులను ప్రోత్సహించోద్దని కోరారు.నియోజకవర్గ ప్రజలందరు మల్‌రెడ్డి రంగారెడ్డితోనే ఉన్నారన్నారు.కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలతో మూడు పర్యాయాలు ఓటమి పాలయ్యిందన్నారు.మర్రి నిరంజన్‌రెడ్డి కేవలం కౌన్సిలర్ మాత్రమే...టిపిసిసి



మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

సభ్యులని ప్రచారం చేసుకోవడం సరైయింది కారదని ఆరోపించారు.అధికార పార్టీలో కుమ్మక్కైన నేతను ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రోత్సహించడం చాలా భాదాకరమని విమర్శించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరు మల్‌రెడ్డి రంగారెడ్డిని బారీ మేజార్టీతోని గెలిపించుకోవడం ఖాయమని దీమావ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహ్మా,విజమూరి రాంరెడ్డి,కొత్త ప్రభాకర్,మున్సిపాలిటీల అధ్యక్షులు ఆకుల ఆనంద్,కొత్తపల్లి జైపాల్ రెడ్డి,కొత్తకుర్మ మంగమ్మ,సీనియర్ నాయకులు మంఖాల దాను,జిల్లా అధికార ప్రతినిది కొంద్రు ప్రవీణ్,ఏదుల్ల పాండురంగా రెడ్డి,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు నందకిషోర్ తదితరలు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తుంది

**-చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం**



చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం

**చేవెళ్ళ,మార్చి 25, ప్రభాతవార్త**
బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వంను రద్దు చేయడం మోడీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దుపోకడలు పోతుందన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి ప్రభుత్వంను వ్యతిరేకిస్తున్నారని, పరువు నష్టం కేసులో రాహూల్ గాంధీకి శిక్ష పడ్డ 24 గంటల్లోపే పార్లమెంట్‌లో లోక్ సభ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడం కక్ష్య సాధింపు చర్యలేనన్నారు. దేశ వ్యాప్తంగా రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో కార్యక్రమానికి విశేష స్పందన లబించినందుకు ప్రతి పక్షాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజిపి ప్రభుత్వంకు గుణ పాఠం చేప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, డిసిసి ఉపాద్యక్షుడు బండారి అగిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్యగౌడ్, యాలాల మహేశ్వర్‌రెడ్డి, శేట్టి మధుసూదన్ గుప్తా, సిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పల్గుట్ట మజీ సర్పంచులు నర్సింలు, ఇబ్రహింపల్లి మాజీ సర్పంచ్ భర్త మల్లేష్ యాదవ్,సీనియర్ నాయకులు న్యాలట బాలయ్య, పల్గుట్ట మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# పంచాయతీలకు ఎల్‌ఆర్‌ఎస్, టిడీ నిధులు ఇవ్వాలి

**-సన్మానాలతో సర్పంచులను సంతృప్తి పరచలేరు**
**-బీఆర్‌ఎస్‌తో స్థానిక సంస్థలు నిర్వీర్యం: ఎంపిపి**

**ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు సొంతడబ్బులు ఖర్చు చేసి అప్పులపాలై 70 మంది సర్పంచులు చనిపోయారని వారి వారి కుటుంబాలను సర్కార్ ఇప్పటివరకు ఆదుకోలేదన్నారు. గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం కల్గుతుందని, సర్పంచులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు ప్రజలు ఇంటి పన్నులు చెల్లించగా ట్రెజరీలో జమచేశారని పారిశుద్య కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా అధికారులు చేశారని ఆరోపించారు. పంచాయతీల కరెంట్ బిల్లులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని సర్పంచులపై వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ప్రజాప్రతినిధులను సంతృప్తి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులను సన్మానించిందనా న్నరు. బీఆర్ఎస్



మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు

ప్రభుత్వం అవార్డులు ప్రధానం చేయడానికి కూడా నిధులు కేటాయించకపోవడంతో అవినీతి డబ్బులతో అధికారులు సన్మానాలు చేశారని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లాలోని 61 గ్రామపంచాయతీలకు రావాల్సిన ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ నిధులు, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన బదిలీపను న్లు(టీడీ) గ్రామాలకు విడు దల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజాప్రతినిధులు, ప్రజ ల్లో తీవ్ర వ్యతిరేకంగా ఉందని వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఎంపిటిసి సభ్యులు కొమ్మిడి శోభారాణి, పులకంటి భాస్కర్‌రెడ్డిలు ఉన్నారు.

## ఉపాధి హామీలో పనులు చేశాం... బిల్లులు చెల్లించరా...?

**- మండల సర్వసభ్య సభలో సభ్యుల ఆందోళన**



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్.

**కొందుర్గు, మార్చి 25, (ప్రభాతవార్త) :**
మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులు పూర్తి చేసినా బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని పలువురు సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బస్టాండు ఆవరణలో మరుగు దొడ్ల సముదాయం నిర్మాణాని ప్రారంభించాము కాని ఎందుకు వాడుకోవడం లేదని అసలు వినియోగించకుంటారా...? లేదా చెప్పండి అంటూ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఆర్టీసీ అధికారులను నిలదీశారు. ఈ విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లానని కంట్రోలర్ అన్నారు. మిషన్ భగీరత నీటిని సరఫరా సక్రమంగా కావటం లేదని సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, లింగంగౌడ్, పస్పుల నర్సింలు, జంగం సంధ్య, కేతావత్ బద్దీలు ఆరోపించారు. వచ్చే సర్వసభ్య సమావేశం వరకు మిషన్ భగీరథ సమస్యలు అన్ని పరిష్కారించాలని వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ ఏఈఈ చిరంజీవచార్యులు, ఎంపీఓ ఆంజనేయులు,విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల సిబ్బంది,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెకు టీడీపీని తీసుకుపోదాం



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు

**షాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రతి పల్లెకు టీడీపీని తీసుకుపోదామని టీటీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింలు తెలిపారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ భవన్‌లో మండల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు, తాగునీరు, సాగునీరు తీసుకువచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్న ప్రజల అశలపై నీళ్లు చల్లారని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి ఇంటింటికి తెలుగుదేశం పార్టీని తీసుకుపోవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల కన్వీనర్ పోచయ్య, మాజీ జడ్పీటీసీ పుష్ప, నాయకులు వెంకటయ్య, శివ తదితరులు ఉన్నారు.

## ఆలరించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



చిన్నారులను అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు.

**కొందుర్గు, మార్చి 25, (ప్రభాతవార్త) :**
బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నారు. శనివారం స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాల ఆవరణలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన సంస్కృతిక ప్రదర్శనల ప్రాతల్లో నిలమైనట్లుగా నటించారు. మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచి కావలి ఆదిలక్ష్మీ, ఎంఈఓ కిష్టారెడ్డి, నోడల్ అధికారి మల్లీకార్జున్‌గౌడ్, దివ్యశక్తి హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాసులు హాజరై చిన్నారులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ పాఠశాల నివేదిక వినిపించగా సంఘ సేవకులు కందుకమల సుధాకర్‌గౌడ్, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రావంతి ఉపాధ్యాయ బృందం ఉషశ్రీ, రత్న మోహన్‌రావు, అప్పలరాజు, ప్రేమ్‌కుమార్, లక్ష్మీదేవి, భ్రమరంభ, రజిత, కుర్మారావు, దశమణి, బాలమణి, స్వాతి, రమేష్‌లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన ముగింపు బహిరంగ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**యాచారం, మార్చి 25 ప్రభాతవార్త**
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి(బంటి) నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ప్రగతి నివేదన యాత్ర ముగింపు సభ శనివారం పెద్ద అంబర్‌పేట ఓఆర్ఆర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై వివిధ గ్రామాల నుండి వెళ్లే బస్సులకు జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్ఛ భాష, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజునాయక్‌లు జెండా ప్రారంభిచారు. వివిధ గ్రామాల నుండి వందలాది మంది కార్యకర్తలను బస్సుల్లో బహిరంగ సభకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## వెర్రీ గుడ్ వెంకన్న...

**-సర్పంచ్‌ను అభినందించిన మాజీ మంత్రి శంకర్ రావు**



అంబేద్కర్‌కు జెజెలు పలుకుతున్న మాజీ మంత్రి శంకర్ రావు

**నందిగామ మార్చి25,ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరి దేవుడని,ఆ మహనుభావుని భిక్షతోనే ఇంత వాడినయ్యాయని మాజీ మంత్రి పి.శంకర్ రావు స్పష్టం చేశారు.నందిగామ మండల ముఖద్వారంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని విస్తరిస్తున్న నిర్మాణ కార్యక్రమాలను షాద్‌నగర్ వైపు వెళ్తున్న మాజీ మంత్రి శంకర్ రావు పసిగట్టి వచ్చారు.అక్కడే ఉన్న నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ..ఎం వెంకన్న నేను ఎం పాపం చేశాను,ఫోను లేదు..ఏమి లేదు,నన్ను మీరందరూ మరిచి పోయింద్రు అని గోపగించారు.మాజీ మంత్రి శంకర్ రావు గోపొద్రేకంతో అక్కడున్న వారందరూ అవాక్కయ్యారు.సర్ మీరంటే గౌరవం మీరు మాకు గురువుతో సమానమని విజ్ఞతతో సముదాయించడంతో శాంతించారు.శభాష్ అంతా బాగు చేస్తున్నారు.షాద్‌నగర్ వచ్చిపోయేటప్పుడు నందిగామ చూస్తాను,వేరి నైస్ వచ్చే నెల ఎప్రిల్ 14న జరుపబోయే అంబేద్కర్ జన్మదిన వేడుకలకు ఆహ్వానించమని చెప్పడంతో తప్పక ఫోను చేస్తాం మీరు రావాలని సర్పంచ్ బదులిచ్చారు. అంతకుముందు మాజీ మంత్రి శంకర్ రావు నూతనంగా పునరుద్ధరిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి పాదాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ కుమార్ గౌడ్,గ్రామస్థులు,తదితరులున్నారు.

## అంబేద్కరుడు అందరిదేవుడు

**-స్థల ప్రదేశ విస్తరణకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు**

**నందిగామ మార్చి25,ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన నందిగామ మండల కేంద్రంలో ముఖద్వారంలో ప్రజల సౌకర్యార్థం,వాహనాల సౌకర్థం అందరి దేవుడు అంబేద్కర్ విగ్రహాన్ని స్థల మార్పిడి చేసేందుకు పార్టీలకతీతంగా సహకరించిన వారందరికి ప్రత్యేక దన్యావాదాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,అభివృద్ధికి సహకరించే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగా ఏర్పడ మండలం అభివృద్ధి చెందాలి...మండల కేంద్రం అభివృద్ధి దిశగా పయనించాలి అందులో అందరం ఉండాలనే తపనతోనే ప్రగతి కోసం పటుపడుతున్నామన్నారు.అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వైస్ చైర్మన్‌కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆల్రకుంట తండాలో ఇద్దరు మృతి

**-పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి మార్చి25,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీద తండా గ్రామపంచాయతీ పరిధిలో గల ఆల్రకుంట తండాలో శుక్రవారం రాత్రి నేనావత్ డాక్య నాయక్ (50) శనివారం ఉదయం బాణావతి శివిల్ (60)లో ఆకస్మాత్తుగా మృతి చెందారు.ఇందుకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివారాల ప్రకారం డాక్య నాయక్ ఆరోగ్యంగా ఉన్న అతను ఆకస్మాత్తుగా మృతి చెందాడం పట్ల భార్య,కుమారులు ఆవేదన గురయ్యారు.దాన సంస్కారాలకు ప్రయత్నాలు జరుగుచుండగా ఇదే తండాకు చెందిన శివిలి ఆకస్మిత్తుగా గుండెపోటు గురై మృతి చెందింది.విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఒకే రోజు తండాలో ఇద్దరు మృతి చెందాడం బాధాకరమని కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకునే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డమీద తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,వెంకట్రావుపేట సర్పంచ్ హైమావతి రమేష్, మాజీ రైతు కమిటీ అద్యక్షుడు దశరథ్,నాయక్,బీమ్లా నాయక్, కృష్ణయ్య, జంగయ్య,తదితరులు ఉన్నారు.

## మందోని బాయి మైసమ్మ వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న ఆలయ ప్రాంగణం



ఆలయం శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**కొత్తూర్, మార్చి 25, ప్రభాతవార్త :**
మరో రెండు రోజుల్లో ప్రారంభమవుతున్న మందోని బాయి మైసమ్మ వారి కోత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం. కొత్తూర్ పురపాలక పరిధిలోని 6వ వార్డులో వెలిసిన మందోని బాయి మైసమ్మ అమ్మవారి 3వ వార్షికోత్సవ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ శనివారం మున్సిపల్ సిబ్బందితో ఆలయ ప్రాంగణమంతా శుభ్రం చేయించి చెత్త బుట్టలను ఏర్పాటు చేయించారు. అనంతరం దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... అమ్మవారి 3వ వారి ్షకోత్సవం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతమంతా శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఇక్కడి మందోని బాయి మైసమ్మ అమ్మవారు చాలా మహిమగలదని, ఇక్కడ జనమంతా అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారన్నారు. భక్తుల కోరికలు తీర్చేందుకు అమ్మవారు స్వయంగా ఇక్కడ వెలిశారని, ఇక్కడి ప్రజల నమ్మకం అన్నారు. ఏదైన కార్యక్రమాలు నిర్వహించేముందు ప్రతి ఒక్కరు రాజకీయ నాయకులతో సహా అమ్మవారిని ప్రార్థించి పూజలు నిర్వహించిన తర్వాత తమతమ కార్యక్రమాలు ప్రారంభిస్తుంటారన్నారు.

## కన్నుల పండువగా శ్రీబుగ్గరామేశ్వర స్వామి పల్లకి సేవ

**షాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో కొలువుదీరిన శ్రీబుగ్గరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అగ్నిగుండము, పల్లకిసేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో శోభయాత్రగా బయలుదేరారు. ఈకార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



కొమరబండ గ్రామంలో పల్లకిసేవలో పాల్గొన్న గ్రామస్థులు

